# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం - 24 - జూన్ - 2026 : పేజీలు 8


## గూగూడు గ్రామానికి సందర్శించిన జిల్లా ఎస్పీ జగదీష్



**నార్పల జూన్ 23 మనం న్యూస్ :** మతసామరస్యానికి అంతర్రాష్ట్ర ప్రసిద్ధి చెందిన కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్, డి.ఎస్.పి శ్రీనివాసులు గూగూడు గ్రామాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కుల్లాయి స్వామి, ఆంజనేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాల నిర్వహణలో భద్రత ఏర్పాట్లను ఆయన క్షేత్రస్థాయిలో

మిగతా 2లో

## నేడు కుల్లాయిస్వామి చిన్న సరిగెత్తు



**నార్పల జూన్ 23 మనం న్యూస్ :** గూగూడు కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు చిన్న సరిగెత్తు కార్యక్రమం ఉంటుందని ఇందులో భాగంగా తెల్లవారుజామున కుల్లాయి స్వామి బ్రహ్మోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ నిర్వహకులు, గ్రామస్తులు వెల్లడించారు. సమీప గ్రామాల్లోని కుళాయి స్వామి భక్తాదులు ఫకీర్లుగా మారి స్వామికి మొక్కుబడులు చెల్లించుకుంటారని గ్రామస్తులు తెలిపారు. మొహరం బ్రహ్మోత్సవాల్లో కీలకమైన చిన్న సరిగెత్తు కార్యక్రమానికి

మిగతా 2లో

## మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం కావాలి

✦ సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి ✦ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం, కలెక్టరేట్ జూన్ 23 మనం న్యూస్ : డ్రగ్స్ గంజాయి సమస్యను అరికట్టడంలో అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పని చేయాలని, జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం కావాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో మాదకద్రవ్యాలు గంజాయి నియంత్రణ చర్యలు అవగాహన కార్యక్రమాల సమీక్షకు సంబంధించి ఎన్కోఆర్డ్ (నార్కో కోఆర్డినేషన్ సెంటర్, నకార్డ్ ) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ పి.జగదీష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను డ్రగ్ ఫ్రీ జిల్లాగా మార్చాలన్నారు. విద్యాసంస్థల్లో వారానికొకసారి అవగాహన కార్యక్రమాలు డిఈఓ, ఆర్ఐఓ, ఆర్జెడిలు పాఠశాలలు మరియు కళాశాలల్లో డ్రగ్స్, గంజాయి దుష్ప్రభావాలపై ప్రతి వారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో మాదకద్రవ్యాల వినియోగం లేదా విక్రయాలపై అనుమానాస్పద సమాచారం సమాచారం లభిస్తే వెంటనే పోలీసు శాఖకు తెలియజేయాలన్నారు. ఈగల్ క్లబ్స్ సమాచారాన్ని పోలీసులతో పంచుకోవాలని, ప్రైవేట్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఈగల్ క్లబ్స్ ద్వారా సేకరించిన సమాచారాన్ని తక్షణమే పోలీసు శాఖకు అందించాల న్నారు. గుట్కా, గంజాయి విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, పాఠశాలల సమీపంలో గుట్కా, గంజాయి మరియు ఇతర నిషేధిత ఉత్పత్తుల విక్రయాలపై సమాచారం సేకరించి సంబంధిత శాఖలకు పంపాలన్నారు. డీ-అడిక్షన్ కేంద్రాల్లో అవసరమైన సిబ్బంది మరియు వైద్య అధికారుల నియామకానికి చర్యలు చేపట్టాలన్నారు. నషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ఎంబిఏ ) నిధులను

మిగతా 2లో

## సారూ బస్సు సౌకర్యం కల్పించండి...

## కాలినడకకు విముక్తి కలిగించండి

➲ ఇంకెన్నాళ్ళు ఈ కష్టాలు...విద్యార్థుల ఆవేదన





మిగతా 2లో

## ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో

# సమర్ధంగా అమలు చేయాలి

⮫ ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేదు ⮫ జిల్లా అధికారులతో కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్



**పుట్టపర్తి, జూన్ 23 మనంన్యూస్ :** జిల్లాలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పలు కీలక అంశాలపై సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుతున్న అర్జీలను నిర్దేశిత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని,

మిగతా 2లో

## మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు...?




- ఇష్టారాజ్యంగా మద్యం విక్రయాలు.. నెలవారీ వసూళ్ల ఆరోపణలు
- నియమ నిబంధనలు గాలికి వదిలేసారు
- మేమున్నాం... మీరు అమ్ముకోండి.. ఎవరు వస్తారో చూద్దాం... అంటున్న ఎక్సైంజ్ అధికారులు..

**ధర్మవరం అర్బన్, జూన్ 23 మనంన్యూస్ :** పట్టణం పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెల్ట్ షాపులు, అనధికార విక్రయ కేంద్రాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు, అక్రమ విక్రయాలకు అడ్డుకట్ట వేయాల్సిన కొందరు అధికారులు నెలవారీ మామూళ్ల వ్యవస్థను



మిగతా 6లో

## గూగూడు గ్రామానికి సందర్శించిన జిల్లా ఎస్పీ జగదీష్

పరిశీలించారు. దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలతోనూసమావేశమయ్యారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా పటిష్టమైన భద్రతా చర్యలు చేపడుతున్నామని, ప్రత్యక్షంగా తాను పర్యవేక్షిస్తానని గ్రామ పెద్దలకు తెలిపారు. ఎస్సై సాగర్, ఆలయ ఈవో శోభ, ఆలయ కమిటీ చైర్మన్ నాగార్జున, దేవాదాయ శాఖ పరివేక్షణ అధికారి వెంకటేశులు, గ్రామ పెద్దలు జాఫర్ వలి, మాజీ ఆలయ చైర్మన్ తలారి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## నేడు కుల్లాయిస్వామి చిన్న సరిగెత్తు

భక్తాదులు భారీగా తరలి వచ్చే అవకాశం ఉందని గ్రామస్తులు తెలియ జేస్తున్నారు. చిన్న సరిగెత్తు సందర్భంగా పోలీసు శాఖ పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తుంది. ఆర్టీసీ సంస్థ కూడా అదనపు సర్వీసులను ప్రారంభించడం జరుగుతుంది. ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకు భారీగా భక్తాదులు తరలివస్తు న్నారు.ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు భక్తాదులకు అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నారు.స్థానిక ఎస్సై సాగర్ గూగూడు గ్రామంలోనే స్థిరంగా ఉండి భద్రత చర్యలను పర్యవేక్షిస్తున్నారు.

## సారూ బస్సు సౌకర్యం కల్పించండి...కాలినడకకు విముక్తి కలిగించండి



**డి.హీరేహాళ్ జూన్ 23 మనంన్యూస్ :** మండలంలోని నాగలాపురం, మలికేతి గ్రామాలకు చెందిన విద్యార్థులు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నామని ఇంకెన్నాళ్ళు ఇలా కాలినడక సాగించి విద్యను అభ్యసించాలని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంచి విద్యను పొంది ఉన్నత చదువులు చదివాలనే మా తల్లిదండ్రులు కోరిక మేరకు వారి ఆశలను ఆశయాలను నెర వేర్చాలనే సంకల్పం తో ప్రతిరోజూ దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తున్నప్పటికీ, తమ గ్రామాలకు బస్సు సౌకర్యం లేకపోవడం పట్ల కిలోమీటర్ల మేర కాలి నడకన ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొందని ఆవేదనను వెళ్ళిబుచ్చారు.ఆ గ్రామాలకు రోడ్డు మార్గం ఉన్నప్పటికీ బస్సు సౌకర్యం లేకపోవడం పట్ల సమయానికి పాఠశాలలు, కళాశాలలకు చేరుకోవడం కష్టంగా మారింది. కావునఇప్పటికైనా తమ సమస్యను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు గుర్తించి రెండు గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించి విద్యార్థులు పడుతున్న కష్టాలనుతీర్చినాణ్యమైనవిద్యను అందించాలని విద్యార్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేయాలి

ఏ ఒక్క ఫిర్యాదు కూడా పెండింగ్‌లో ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో బయోమెట్రిక్, డిజిటల్ హాజరు వ్యవస్థ ను పకడ్బందీగాఅమలు చేయాలని, విధుల్లో అలసత్వాన్ని సహించబోమని హెచ్చరిం చారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని అటవీకరణ కార్యక్రమాలను వేగవంతం చేయాలని, డ్వాక్రా మహిళలు, ఉపాధి హామీ కూలీల భాగస్వామ్యంతో నాణ్యమైన విత్తన బంతులను (సీడ్ పెల్లెటైజేషన్) తయారు చేసి కొండ ప్రాంతాలు, ఖాళీ స్థలాల్లో చల్లాలని సూచించారు. అలాగే 'స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించి గ్రామాలు, పట్టణాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.పేదల గృహనిర్మాణ పనులను వేగవంతం చేయాలని, నిర్మాణ దశలో ఉన్న ఇళ్లకు అవసరమైన సిమెంట్, ఇసుక వంటి నిర్మాణ సామగ్రి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ 'పీఎం సూర్య ఘర్' పథకంపై విస్తృత అవగాహన కల్పించి, ప్రజలు తమ ఇళ్లపై సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలని సూచించారు.జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, జలజీవన్ మిషన్, గ్రామీణ నీటి సరఫరా పథకాల పనులను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. నీటి వనరుల పరిరక్షణ, భూగర్భ జలాల పెంపునకు 'జలహారతి' వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యంకల్పించాలని సూచించారు.ఉపాధి హామీ పథకం కింద చెక్‌డ్యామ్‌లు, కాలువల పూడికతీత పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని, కూలీలకు సకాలంలో వేతనాలుఅందేలాచూడాలనిఆదేశించారు.వాట్సాప్ గవర్నెన్స్, ఎస్‌జీఎస్ డబ్ల్యూఎస్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసి, దరఖాస్తులు, ధ్రువపత్రాలు, ఇతర పౌర సేవలను సులభంగా అందించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్‌డీసీ విజయకుమారి, హౌసింగ్ పీడీ వెంకటనారాయణ, డీడబ్ల్యూఎంఏ పీడీ విజయ్‌కుమార్, డివిజనల్ అటవీ అధికారి శ్రీనివాసులు, నీటిపారుదల శాఖ ఈఈ గురుమూర్తి, ఐ అండ్ పీఆర్ ఏడీ భరత్ కుమార్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు

# మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యం కావాలి

పూర్తిస్థాయిలో వినియోగించి విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పోలీసు, విద్య, వైద్య మరియు ఇతర సంబంధిత శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి మాదకద్రవ్యాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. మాదకద్రవ్య రహిత జిల్లా లక్ష్యం కావాలని, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడేందుకు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని ఆదేశించారు. జూన్ 26వ తేదీన అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా జిల్లాలో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని వికలాంగుల సంక్షేమ శాఖ ఏడిని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇచ్చిన అన్ని ఆదేశాల అమలుపై చేపట్టిన చర్యల వివరాలతో తదుపరి సమావేశానికి యాక్షన్ టెకన్ రిపోర్టు (యాక్షన్ టేకెన్ రిపోర్ట్ . ఏటిఆర్ ) సమర్పించాలని సంబంధిత శాఖలకు సూచించారు. విశ్వవిద్యాలయాల్లో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేయాలని, ఎస్.కె.యూనివర్సిటీ ( ఎస్కేయూ ) మరియు జేఎన్టీయూ అనంతపురం ( జేఎన్టీయూఏ )లో ఈగల్ క్లబ్స్ ఏర్పాటు చేసి, క్లబ్ సభ్యుల వివరాలను సంబంధిత అధికారులకు సమర్పించాలని ఆదేశించారు. ఎస్.కె.యూనివర్సిటీ, జేఎన్టీయూ విశ్వవిద్యాలయాల్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు, సెమినార్లు, ర్యాలీలు మరియు ఇతర కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో చైతన్యం కల్పించాలని సూచించారు.జిల్లా ఎస్పీ పి.జగదీష్ మాట్లాడుతూ పోలీసు శాఖ మరియు ఈగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించే డ్రగ్స్ వ్యతిరేక అవగాహన సదస్సులు, సెమినార్లు, ర్యాలీలు మరియు ఇతర కార్యక్రమాలకు పూర్తి సహకారం అందించాలని పాఠశాలలు మరియు కళాశాలల యాజమాన్యాలకు సూచించాలని ఆదేశించారు. అవగాహన కార్యక్రమాల నిర్వహణకు మద్దతు పోలీసు శాఖ అధికారులు, ఈగల్ సెల్ సిబ్బంది విద్యాసంస్థలకు వచ్చి అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సమయంలో అవసరమైన వేదిక, విద్యార్థుల సమీకరణ మరియు ఇతర ఏర్పాట్లలో యాజమాన్యాలు సహకరించాలని సూచించారు. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడడం విద్యాసంస్థలు, పోలీసు శాఖ, ఈగల్ సెల్ మరియు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి విద్యార్థుల్లో మాదకద్రవ్యాల పట్ల అవగాహన పెంచి, డ్రగ్-ఫ్రీ క్యాంపస్‌లుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో క్రైమ్ రికార్డు బ్యూరో (డిసిఆర్బి) సిఐ వలిభాష, డిటిసి వీర్రాజు, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, డివిఈఓ గురువయ్య శెట్టి, డిప్యూటీ డిఈవో లక్ష్మన్న, ఆర్ఐఓ వెంకటరమణ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, బీసీ సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి, ఎపిఎస్ఆర్టిసి డిఎం శ్రీకాంత్, ఈగల్ సెల్ అధికారి హనుమంతు, కమర్షియల్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం

– ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఎస్ఐ వెంకటేష్

**మడకశిర,జూన్ 23,మనం న్యూస్:** మడకశిర పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేఖ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఎస్ ఐ వెంకటేష్ మాట్లాడుతూ డ్రగ్స్ వద్దు భవిష్యత్తు ముద్దు అనే నినాధాన్ని ప్రతి విద్యార్థి జీవితంలో ఆచరణలో పెట్టాలని అయన సూచించారు. తాత్కాలిక ఆనందం కోసం డ్రగ్స్ కి అలవాటు పడితే జీవితాంతం నష్టపోవల్సి వస్తుం దన్నారు. నేటి యువత సమాజం మత్తు పదార్థాలకు బానిసవుతున్నారన్నారు. తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటు న్నారన్నారు.అలా కాకుండా భావి పౌరులైన విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలన్నారు. మీ చుట్టుపక్కల వాళ్లకు కూడా వాటి బారిన పడకుండా జాగ్రత్త పరుస్తూ అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అయన వివరించారు. ఎన్‌డిపి ఎస్ చట్టం కింద మాధక ద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయాలకి సంబంధించినా శిక్షలు, భారీ జరిమానాలు విధిస్తారని అయన స్పష్టంగా వివరించారు. అలాగే పరిసర ప్రాంతాలలో మాధక ద్రవ్యాల విక్రయాలు వినియోగానికి సంబంధించినా సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం అంధించాలని ఎస్ఐ వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో పిఅండ్ ఈ హెడ్ కానిస్టేబుల్ రమణ, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్,అధ్యాపక బృందం,కళాశాల సిబ్బంది ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## రేషన్ పంపిణీని సమర్థవంతంగా నిర్వహించండి

మండల స్థాయి సమీక్ష సమావేశంలో తహసీల్దార్



**బొమ్మనహాల్ జూన్ 23 మనంన్యూస్:** నిత్యావసర సరుకులు సమయానికి సరఫరా, ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అనుగుణంగా విక్రయాలు జరపాలని తహసీల్దార్ ఆధ్వర్యంలో మంగళవారం డీలర్ లతో మండల స్థాయి సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పారదర్శకంగా సేవలు అందించాలని, నిర్లక్ష్యం వహించారాదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల డీలర్ లు తమకు ప్రతి నెల నిత్యావసర సరుకులు సక్రమంగా అందడం లేదని, రావాల్సిన ప్రతి నెల రేషన్ బియ్యం బ్యాగుల్లో తూకాలుసరిగా రావడంలేదనివారిఆవేదననుతహసీల్దార్‌కు విన్నవించుకున్నారు. కార్యక్రమం లో డిప్యూటీ తహసీల్దార్, డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో తహశీల్దార్ నరసింహులు

**గాండ్లపెంట, జూన్ 23 మనంన్యూస్ :** గాండ్లపెంట మండలం కురుమడి గ్రామం రెకమనులో సమగ్ర ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా తహసిల్దార్ నరసింహులు పేర్కొన్నారు. మండలంలోని రెక్కమానులో జరుగుతున్న సమగ్ర ఓటర్ల సవరణ కార్యక్రమాన్ని మంగళవారం తహసిల్దార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఓటర్ల సవరణ కార్యక్రమంలో బిఎల్వోలు వ్యవహరించాల్సిన విధివిధానాలు, చేర్పులు మార్పులు తదితర విషయాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కిరణ్ కుమార్, ఉపాధ్యాయుడు సుధాకర్, వీఆర్వో చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలు పట్ల అవగాహన పెంచుకోవాలి

– పిల్లలు పట్ల జాగ్రత్తగా వ్యవహరిస్తూ అప్రమత్తంగా ఉండాలి – అమరాపురం ఎస్ఐ వలీభాష



**అమరాపురం,జూన్ 23,మనంన్యూస్:** చట్టాలు పట్ల ప్రజలు అవగాహన పెంచుకోవాలని,తమ పిల్లలు పట్ల జాగ్రత్తగా వ్యవహరించాల్సిందిగా అమరాపురం ఎస్ఐ ఎస్.వలీభాష తెలిపారు.మండలకేంద్రమైన అమరాపురం పట్టణంలోని దిగువ ఇందిరమ్మ కాలనిలో మంగళవారం రాత్రి ప్రజలకు చట్టాలు పట్ల అవగాహన సభ నిర్వహించారు.ఈ సందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టాలు పట్ల అవగాహన పెంచు కుంటే కలసి మెలసి సోదర భావంతో ప్రశాంతంగా జీవించవచ్చాన్నారు.తమ పిల్లలు పట్ల తల్లీ తండ్రులు జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. ఇంట్లోని బంగారు ఆభరణాలు, డబ్బులను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానితులు సంచరిస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. బాల్యవివాహాలు చేయడం చట్ట రీత్యా నేరమ్మన్నారు.కావున ఏ ఒక్కరు కూడా బాల్య వివాహలకు పాల్పడినను,ప్రోత్సహించినను అలాంటి వారు ఎంతటి వారైనను సరే చట్ట రీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.ఎక్కడైనా ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూంటే వెంటనే పోలీసులకు పక్కా సమాచారం ఇవ్వాల్సిందిగా ఎస్ఐ వలీభాష ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్ళు,కానిస్టేబుళ్ళు,ప్రజలు, మహిళలు,యూత్స్ తదితరులు పాల్గొన్నారు.

# లెగసి వేస్ట్ డిస్పోజల్ నిర్దేశిత సమయంలోపు పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 23 మనంన్యూస్ :** జిల్లాలోని కార్పొరేషన్, మున్సిపాలిటీల పరిధిలో లెగసి వేస్ట్ డిస్పోజల్ నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో లెగసి వేస్ట్ మేనేజ్మెంట్ పై పబ్లిక్ హెల్త్ శాఖ అధికారులు, ఏజెన్సీలతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో లెగసి వేస్ట్ మేనేజ్మెంట్ పేజ్-1 కింద 16.68 కోట్ల రూపాయలతో అనంతపురం కార్పొరేషన్, గుంతకల్లు, తాడిపత్రి, గుత్తి, కళ్యాణదుర్గం, రాయదుర్గం మున్సిపాలిటీల పరిధిలో తమిళనాడులోని ఈరోడ్ కు చెందిన మెస్సర్స్ జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్స్ ఏజెన్సీ వారు పనులను చేపట్టడం జరగగా, వేగవంతంగా లెగసీ వేస్ట్ మేనేజ్మెంట్ చేపట్టాలన్నారు. అనంతపురం కార్పొరేషన్ పరిధిలో 1,68,285 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ తొలగించాల్సి ఉండగా, నేటి వరకు 153737 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ పరిమాణం పరిష్కరించబడగా, అందులోతొలగించినమొత్తం పరిమాణం 84,883 మెట్రిక్ టన్నులు ఉండగా, ఇంకా తొలగించాల్సిన బ్యాలెన్స్ 68,854 మెట్రిక్ టన్నులు ఉందని, పనులనువేగవంతంగా చేపట్టాలన్నారు. గుంతకల్లు మున్సిపాలిటీలో 20,000 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ తొలగించాల్సి ఉండగా, తొలగించిన మొత్తం పరిమాణం 11,485 మెట్రిక్ టన్నులు ఉండగా, ఇంకా తొలగించాల్సిన బ్యాలెన్స్ 8,515 మెట్రిక్ టన్నులు ఉందని, ఆగస్టు 15వ తేదీ నాటికి మొత్తం డిస్పోజల్ పూర్తి కావాలన్నారు. తాడిపత్రి మున్సిపాలిటీలో 22,735 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ తొలగించాల్సి ఉండగా, వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. గుత్తి మున్సిపాలిటీలో 4,563 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ తొలగించాల్సి ఉండగా, తొలగించిన మొత్తం పరిమాణం 795 మెట్రిక్ టన్నులు ఉండగా, ఇంకా తొలగించాల్సిన బ్యాలెన్స్ 3,768 మెట్రిక్ టన్నులు ఉందని, జూలై నాటికి మొత్తం డిస్పోజల్ పూర్తి కావాలన్నారు. రాయదుర్గం మున్సిపాలిటీలో 6,919 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ తొలగించాల్సి ఉండగా, తొలగించినమొత్తంపరిమాణం5,883 మెట్రిక్ టన్నులు ఉండగా, పనులు పూర్తి కావడం జరగగా, కళ్యాణదుర్గంమున్సిపాలిటీలో పనులను ప్రారంభించాల్సి ఉందన్నారు. లెగసి వేస్ట్ మేనేజ్మెంట్ పేజ్-2 కింద అనంతపురం కార్పొరేషన్ పరిధిలో 16.54 కోట్ల రూపాయలతో ఎం / ఎస్ థారుని అసోసియేట్స్ ఏజెన్సీ వారు పనులు చేపట్టగా, మొత్తం 2,10,196.00 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ తొలగించాల్సి ఉండగా, నేటి వరకు 41,296.00 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ పరిమాణం పరిష్కరించబడగా, అందులో తొలగించిన మొత్తం పరిమాణం 1,597.00 మెట్రిక్ టన్నులు ఉండగా, ఇంకా తొలగించాల్సిన బ్యాలెన్స్ 39,699.00 మెట్రిక్ టన్నులు ఉందని, పనులను వేగవంతంగా చేపట్టాలని, వచ్చే అక్టోబర్ నాటికి మొత్తం పనులను పూర్తి చేయాలన్నారు. తమిళనాడులోని ఈరోడ్‌కు చెందిన మెస్సర్స్ జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్స్ వారు 8.01 కోట్ల రూపాయలతో రాయదుర్గంమున్సిపాలిటీలో మొత్తం 1,01,957.00 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ తొలగించాల్సి ఉండగా, నేటి వరకు 76,696.00 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ పరిమాణం పరిష్కరించబడగా, అందులో తొలగించిన మొత్తం పరిమాణం 5,566.00 మెట్రిక్ టన్నులు ఉండగా, ఇంకా తొలగించాల్సిన బ్యాలెన్స్ 71,130.00 మెట్రిక్ టన్నులు ఉందని, రెండు నెలల్లో పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. మెస్సర్స్ జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్ సొల్యూషన్స్ వారు 4.82 కోట్ల రూపాయలతో గుంతకల్లు మున్సిపాలిటీలో మొత్తం 61,269.00 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ తొలగించాల్సి ఉండగా, నేటి వరకు 9,353.00 మెట్రిక్ టన్నుల లెగసి వేస్ట్ పరిమాణం పరిష్కరించబడగా, పనులు పురోగతిలో ఉండగా, రెండు నెలల్లోగా పనులను పూర్తి చేయాలన్నారు. లెగసి వేస్ట్ పనులు చేపట్టడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఎటువంటి ఇబ్బందులు రావడానికి వీలులేదని, తమ నుంచి కావాల్సిన సహకారం అందిస్తామని, ఏజెన్సీలవారు ఈ సమస్య ఉన్న పబ్లిక్ హెల్త్ ఈఈతో మాట్లాడాలన్నారు. లెగిసి వేస్ట్ డిస్పోజల్ అయితేనే పేమెంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందులోనెలకొన్న ఆపరేషన్ సమస్యలు పరిష్కారం కావాలని, ఏ కంపెనీ కూడా ఇంకొక కంపెనీని ఇబ్బంది పెట్టడానికి వీలులేదన్నారు. ఏజెన్సీ వారు పనిచేయకపోతే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం చేసుకొని పనులనుటైంలైన్‌ప్రకారం వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ సూర్యనారాయణ, డిఈ జ్యోతి, వర్చువల్ విధానంలో ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ



**ధర్మవరం అర్బన్, జూన్ 23 మనంన్యూస్ :** పట్టణంలోని కాయగూరల మార్కెట్ సమీపంలోని మున్సిపల్ సెంట్రల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకుదాతలునామాల శ్రీనివాసులు, అరుణ్‌కుమార్ విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుడు హేమంత్ బాబు కృషితో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 11 నుంచి 45కు పెరగడం అభినందనీయమన్నారు. వేసవి సెలవుల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికల కోసం చేపట్టిన ప్రచారం ఫలితంగానే ఈ పెరుగుదల సాధ్యమైందని పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉన్న పాఠశాలల నుంచి సాధారణంగా ఉపాధ్యాయులు బదిలీలకు ప్రయత్నిస్తారని, అయితే హేమంత్‌బాబు మాత్రం పట్టుదలతో పాఠశాల అభివృద్ధికి కృషి చేసి ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించారని కొనియాడారు. భవిష్యత్తులో కూడా పాఠశాలకు తమ సహాయసహకారాలుకొనసాగుతాయనితెలిపారు. మండలవిద్యాశాఖ అధికారులురాజేశ్వరిదేవి, గోపాల్‌నాయక్‌మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి పట్ల హేమంత్‌బాబు చూపుతున్న నిబద్ధత ప్రశంసనీయమన్నారు. విద్యార్థుల సంఖ్యపెరగడంతోపాఠశాలకునాగమణిఅనే మరోఉపాధ్యాయురాలిని నియమించినట్లు వెల్లడించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# శ్రీ తుమ్మల మారమ్మ దేవతకు ప్రత్యేక పూజలు



**గుడిబండ జూన్ 23 మనంన్యూస్ :** పురాతన కాలం నాటి శ్రీ తుమ్మల మారమ్మ దేవతకు మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కిలోమీటర్ దూరంలో కొలువై ఉండి భక్తుల కొంగు బంగారంగావిరాజిల్లుతున్న అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజల్లో భాగంగా రంగురంగుల పూల హారాలతోనూ రకరకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా భక్తులుఅమ్మవారిపూజల్లో పాల్గొని వారికి ఉన్న సమస్యలను అమ్మవారి ముందు మనసులో కొలుస్తారు. ప్రతివారం పూజలు నిర్వహిస్తామని మొక్కలుచెల్లించుకుంటారు. పక్కరాష్ట్రమైన కర్ణాటక రాష్ట్రం బెంగళూరు తుమ్మకూరు, పావుగడ ,సిరా, మధుగిరి ప్రాంతాల నుండికూడాభక్తులు అధికసంఖ్యలపాల్గొంటారనిఅర్చకులుతిప్పేస్వామి తెలిపారు.

# అభివృద్ధే అజెండా.. బాలకృష్ణ నాయకత్వమే నమ్మకం టీడీపీ వైపు మైనారిటీల అడుగులు

## లేపాక్షిలో టీడీపీలో చేరిన 9 మైనారిటీ కుటుంబాలు



**లేపాక్షి, జూన్ 23, మనంన్యూస్:** హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నాయకత్వం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలపై విశ్వాసం వ్యక్తం చేస్తూ లేపాక్షి గ్రామానికి చెందిన 9 మైనారిటీ కుటుంబాలు హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త పావులూరు శ్రీనివాస్ రావు, బాలాజీ ఆధ్వర్యంలో లేపాక్షి మండల కేంద్రంలో ఈరోజు తెలుగుదేశం పార్టీలో ఘనంగా చేరాయి. ఈ చేరికతో లేపాక్షి మండలంలో టీడీపీకి మైనారిటీల నుంచి కూడా గణనీయమైన మద్దతు లభిస్తోందని పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో నూతనంగా పార్టీలో చేరిన కుటుంబాలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. నాయకులు మాట్లాడుతూ, ఎమ్మెల్యే బాలకృష్ణ నియోజకవర్గ అభివృద్ధికి చేస్తున్న కృషి, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల అన్ని వర్గాల ప్రజల్లో టీడీపీపై విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. టీడీపీలో చేరిన మైనారిటీ కుటుంబాలు మాట్లాడుతూ, అభివృద్ధి, పారదర్శక పాలన, అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యత కల్పించే విధానాలతో ఆకర్షితులైస్వచ్ఛందంగాపార్టీలో చేరినట్లు వెల్లడించాయి. రానున్న రోజుల్లో పార్టీ విజయానికి తమవంతుకృషిచేస్తామనిస్పష్టంచేశాయి. ఈ కార్యక్రమంలోలేపాక్షిమండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అభిలాష్, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్, సీనియర్‌నాయకులుసుబ్బప్ప, సిటీ ఆంజనేయులు, షేక్షావలి, మైనారిటీమండలఅధ్యక్షులు నిజాముద్దీన్, గంగిరెడ్డి, మండల కమిటీ అధ్యక్షులు శంకర్, ఆంజనేయులు, చంద్రశేఖర్, మంజు, రఫీక్, జాబీర్, బాబా, నాగరాజు, ఆదినారాయణ పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడికి ఓటు హక్కు - పారదర్శక ఎస్ఐఆర్ ప్రక్రియపై వైయస్సార్సీపి ప్రత్యేక దృష్టి



**లేపాక్షి, జూన్ 23, మనంన్యూస్:** హిందూపూర్ నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జ్ శ్రీమతి దీపికా వేణు రెడ్డి ఆదేశాల మేరకు లేపాక్షి మండలంలో జరుగుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ తీరును వైఎస్సార్సీపీమండలకన్వీనర్‌సయ్యద్ నిసార్ ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత కేంద్రాలను సందర్శించిన ఆయన, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ సక్రమంగా జరుగుతోందా, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయా అనే అంశాలపై ఆరా తీశారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా వాటిని వెంటనే నివృత్తి చేసి, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకునేలా అవగాహన కల్పించాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవడం అవసరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సయ్యద్ నిసార్ తో పాటు మండల బూత్ కన్వీనర్ ర్ సతీష్,173 బిఎల్ఎ నరస,ాజ సెల్ తిప్పన్న,174 బిఎల్ఎ భాస్కర్ రెడ్డి, మైనార్టీ సెల్ అన్సర్, బీసి సెల్ రామంజి, క్రిస్టియన్ సెల్ నరసింహ, మండల కార్యదర్శి ఇ శ్రీనివాసులు మరియు కార్యకర్తలు పాల్గొని ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు.

# ఎస్ఐఆర్ కింద ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం, కలెక్టరేట్ జూన్ 23 మనం న్యూస్ :** ఎస్ఐఆర్ - 2026 కార్యక్రమంలో భాగంగా ఇప్పటివరకు 17,00,945 ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15వ తేదీ నుంచి బిఎల్ఓల ద్వారా ఇంటింటి సందర్శనలు నిర్వహించడం జరుగుతోందన్నారు. జిల్లాలో 2,226 మంది బిఎల్ఓలు ఉండగా, అందులో అందరు బిఎల్ఓలకు శిక్షణ ఇవ్వడం జరిగింద న్నారు. జిల్లాలో మొత్తం 20,38,523 ఓటర్లు ఉన్నారని, అందులో సోమవారం ఉదయం 8 గంటల వరకు 15,95,586 మందికి ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందని, ఈరోజు సాయంత్రం 6 గంటల వరకు 17,00,945 మందికి ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందన్నారు. ఈరోజు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 10,53,59 మందికి ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో 83.44 శాతం ఎన్యుమరేషన్ ఫారాలను అందించడం జరిగిందని తెలిపారు. అందులో ఈరోజు ఉదయం 8 గంటల వరకు 46,060 ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి తీసుకోగా, సాయంత్రం 6 గంటల వరకు 58,989 ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి తీసుకోగా, ఈరోజు మొత్తం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు 12,929ఎన్యుమరేషన్ ఫారాలను తిరిగి తీసుకుని (2.89 శాతం) అప్లోడ్ చేయడం జరిగిందని తెలిపారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా 15.06.2026 నుండి 14.07.2026 వరకు బిఎల్ఓల ద్వారా ఇంటింటి సందర్శనలు చేసి రెండు ఎన్యుమరేషన్ ఫారాలు జరుగుతుంది మరియు అందులో ఒక పూరించిన ఎన్యుమరేషన్ ఫారం తిరిగి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు బిఎల్ఏలు, రాజకీయ పార్టీలు సహకారాన్ని అందించాలన్నారు.

# మనం చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటికీ వెళ్లి వివరిద్దాం



- రెండేళ్ల పాలనపై ఇంటింటా ప్రచారం మీద రాప్తాడు నేతల సమావేశం
- ఓటర్ వెరిఫికేషన్ కోసం ప్రతి ఇంటికి వెళ్లాలని నిర్ణయం
- ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు కార్యచరణ సిద్ధం

**అనంతపురం, జూన్ 23 మనం న్యూస్ :**
రెండేళ్లలో మనం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటికీ వెళ్లి వివరించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత నియోజకవర్గ టీడీపీ శ్రేణులకు సూచించారు. ఎమ్మెల్యే సునీత ఆదేశాల మేరకు పార్టీ నేతలు రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలన - ఇంటింటి ప్రచారం, ఓటర్ వెరిఫికేషన్ కు సంబంధించి సమావేశం నిర్వహించారు. అనంతపురం నగరంలోని పరిటాల క్యాంప్ కార్యాలయంలో పార్టీ పరిశీలకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలోమండలకన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, ప్రధాన కార్యదర్శులు, ముఖ్య నాయకులు హాజరయ్యారు.ఇందులో ముఖ్యంగా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ శ్రేణులంతా మరోసారి ప్రజలకు వద్దకు వెళ్లాలని అధిష్టానం ఆదేశించిందని ముఖ్య నేతలన్నారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథ కాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక ప్రగతి నివేదికలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. ఈ నెల 25 నుంచి ఆగస్టు 10 వరకు 45 రోజులపాటు ఇంటింటికీ వెళ్లాలని.. ఈ ప్రచారంలో ప్రతి ఒక్కరూ పాల్గొంటారన్నారు. దీంతో పాటు ఎస్ఐఆర్ ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో ప్రతి ఇంటికీ వెళ్లి అవగాహన కల్పించాలని పార్టీ సూచించిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించేలా, తప్పులను సరిదిద్దేందుకు, బోగస్ ఓట్ల తొలగింపు కోసం ఇంటింటిఓటర్వెరిఫికేషన్ ప్రక్రియను పారదర్శ కంగా చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఎమ్మెల్యే పరిటాలసునీత ఆదేశాలమేరకుఈ ప్రచార కార్యక్రమంపైమండలాల వారిగా ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుంటున్నట్టు నేతలు తెలిపారు.

# మడకశిర ఏపీఎస్ఆర్టీసీ డిపోలో ఎర్ర బ్యాడ్జిలు ధరించి నిరసన ధర్నా






**మడకశిర,జూన్ 23,మనంన్యూస్:**
ఏపీఎస్ఆర్టీసీ పరిరక్షణ కోసం రాష్ట్ర జెఏసి కమిటి పిలుపుమేరకు మడకశిర డిపో జెఏసి ఆధ్వర్యంలో మంగళవారం మడకశిర డిపోలో డ్రైవర్లు, కండక్టర్లు సిబ్బంది కలసి ఎర్ర బ్యాడ్జిలు ధరించి,టీ విరామం సమయంలో గేట్ మీటింగ్ జరిపి ధర్నా నిరసన కార్యక్రమాలను నిర్వహించినట్లు డిపో జెఏసి నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ ఏపీ ఆర్టీసీ పరిరక్షణకు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు 23,24 రెండు రోజులు గేట్ మీటింగ్,ధర్నాలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపు మేరకు దీనిలో భాగంగానే నిరసన చేపట్టడం జరిగిందన్నారు.ప్రభుత్వం ప్రవేశ పెట్టాలనుకుంటున్న విద్యుత్ బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లకు కట్టబెట్టాలన్న ఆలోచనను విరమించుకోవాలన్నారు. విద్యుత్ బస్సులను మేనేజ్మెంట్ గాని ప్రభుత్వం గాని కొనుగోలు చేయాలని ఆర్టీసీ యే నిర్వహించాలని వారు తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఈ హెచ్ ఎస్ విధానాన్ని రద్దుపరిచి గతంలో ఆర్టీసీలో ఉన్న మెడికల్ రీయంబర్స్మెంట్ పాత విధానాన్ని అమలు చేయాలని, తద్వారా ఆర్టీసీ ఉద్యోగులకు న్యాయం జరుగుతుందన్నారు. ఆర్టీసీని నిర్వీర్యం చేసే ప్రభుత్వ విధానాలు ఏవైతే ఉన్నాయో వాటిని తక్షణ మానుకోవాలన్నారు. రాష్ట్రంలో దీర్ఘకాలంగా నెలకునివున్న అన్ని కేటగిరీ ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు.విద్యుత్ బస్సులను ప్రైవేట్ ఆపరేటర్లు నిర్వహిస్తే తద్వారా ఆర్టీసీలో కండక్టర్, డ్రైవరు, మెకానిక్స్ అందరి ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడు తుందన్నారు. కావున ఈ విధానాన్ని ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రభుత్వం ఇచ్చే రాయితీలు ఆర్టీసీకి ఇప్పటికే పెనుబారమైనదన్నారు. స్త్రీ శక్తి పథకము ప్రభుత్వం అమలు చేసి పది నెలలు పూర్తయినప్పటికీ ఇప్పటికీ ఒక కొత్త బస్సు ప్రవేశపెట్టలేదన్నారు. దింతో ప్రభుత్వము ప్రయాణికుల రద్దీ దృష్ట్యా బస్సుల సంఖ్యను పెంచాలన్నారు. తక్షణమే కొత్త బస్సులను కొనుగోలు చేయాలన్నారు.టీమ్ మిషన్స్ వచ్చి మూడు సంవత్సరాల పూర్తయి నాలుగో సంవత్సరం అయినప్పటికీ ఇప్పటికీ కొత్త టిమ్ మిషన్స్ రాలేదన్నారు. కాలం చెల్లిన టిప్ మిషన్స్ తో కండక్టర్లు డ్రైవర్లు చాలా ఇబ్బందులకు గురవుడమే కాకుండా, మానసిక వేదకు గురై అనారోగ్య పాలవుతున్నారన్నారు. కావున తక్షణమే కొత్త టిక్ మిషన్స్ ను కొనుగోలు చేయాలన్నారు. విద్యుత్ బస్సు ఆపరేటర్ల కోసం ఖాళీ చేయించే విధానాన్ని మానుకోవాలన్నారు.2019 సర్క్యులర్ ను అన్ని డిపో/యూనిట్ల యందు అమలు చేయాలన్నారు.ఆర్టీసీ విలువైన ఆస్తులను ప్రైవేటు ఆపరేటర్లకు కట్టబెట్టే ఆలోచనను వెంటనే విరమించుకోవాలన్నారు.సిబ్బందిపై దాడు లను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. 11వ పి ఆర్ సి , పెండింగ్ డి ఎ, అరియర్స్ ను వెంటనే చెల్లించాలన్నారు.ప్రయాణికుల భద్రత భరోసా ఆర్టీసీ బస్సులతోనే సాధ్యమవుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ముద్దప్ప,రంగనాథ్, రాము ,బాబు ,గోపాల్ ,జావీద్ ,మారుతీ ప్రసాద్ ,వీ.కె.మూర్తి ,రామకృష్ణ, రవి, మెకానిక్ లు, డ్రైవర్లు, కండక్టర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్దనకుంటలో వైభవంగా 'రైతన్న మీ కోసం' వారోత్సవాలు ప్రారంభం

- ఏఓ మంజునాథ్



**అమరాపురం,జూన్ 23,మనంన్యూస్:**
అమరాపురం మండలం,పంచాయతీ కేంద్రమైన మద్దనకుంటలో రైతన్న మీ కోసం వారోత్సవాలను ఘనంగా ప్రారంభించినట్లుఅమరాపురం మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామాల్లోని రైతు కుటుంబాలను సందర్శించి ఖరీఫ్ సీజన్లో అమలు చేయనున్న పథకాలు, వ్యవసాయ సాంకేతికతలు, పంటల సాగుపై విస్తృత అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏ ఓ మాట్లాడుతూ రైతులకు ఏపీఏఐఎంఎస్ 2.0 ఫార్మర్ యాప్ డౌన్లోడ్ చేసుకునే విధానం, యాప్ ద్వారా ఎరువుల పంపిణీ ప్రక్రియ గురించి క్షుణ్ణంగా వివరించారు. అవసరానికి మించి ఎరువులు కొనుగోలు చేయవద్దని, పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువుల వినియోగం ద్వారా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవాలని రైతులకు అయన సూచించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వర్షాల లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల మార్పిడిపై రైతులకు విలువైన సలహాలు అందించారు. ముఖ్యంగా వరి పంటకు బదులుగా తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా భూసారాన్ని పెంపొందించుకోవచ్చని అయన వివరించారు.ఈ 'రైతన్న మీ కోసం' వారోత్సవాలు ఈ నెల 22వ తేదీ నుండి 27వ తేదీ వరకు మండలంలోని ప్రతి రైతు సేవా కేంద్రం పరిధిలో నిర్వహించనున్నట్లు ఏఓ మంజునాథ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, స్థానిక రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది రాఘవేంద్ర,కావ్య,తదితరులు రైతులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్యకు పరిష్కారం

కొత్త బోర్ మోటర్ బిగించిన లక్ష్మీనారాయణ యాదవ్



**చిలమత్తూరు, జూన్ 23, మనంన్యూస్** : చిలమత్తూరు బీసీ కాలనీలో నెలకొన్న మంచి నీటి సమస్యను టీడీపీ నాయకుడు లక్ష్మీనారాయణ యాదవ్ పరిష్కరించారు. కాలనీలో ఉన్న బోరుబావికి మంగళవారం కొత్త మోటర్ బిగించి నీటి సమస్యను పరిష్కారం చూపారు. చాలా రోజుల నుంచి బీసీ కాలనీలో నీటి ఎద్దడి నెలకొంది. రెండు బోరుబావులు ఉన్నప్పటికీ తరచూ నీటి కొరత ఏర్పడుతోంది. పాతమోటర్ వల్లనీరుతక్కువగా వస్తుండడంతో దాని స్థానంలో కొత్త మోటర్ బిగించారు. దీంతో నీటి సమస్య కొద్దివరకు తీరందని స్థానికులు తెలిపారు. అయితే కాలనీలో తరచూ నీటి సమస్య ఏర్పడుతోందని, దీనికి కారణంనీటికొళాయిలు అని స్థానికులు విమర్శిస్తున్నారు. బోరుబావికి దగ్గరగా ఉన్న ఇళ్లకు ఎక్కువ నీరు, దూరంగా ఉన్న ఇళ్లకు చాలా తక్కువ నీరు అందుతోందని ఆవేదనవ్యక్తం చేశారు. కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేస్తేనే ఈ సమస్యకు పరిష్కారందొరుకుతుందని,అధికారులకు ప్రతిపాదనలు పంపామని, త్వరలోనే ఆ దిశగా సమస్య పరిష్కరిస్తామని లక్ష్మీనారాయణ యాదవ్ పేర్కొన్నారు.



# మడకశిర ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పోలీస్ స్టేషన్ ఆకాస్మిక తనిఖీ

- ఉమ్మడి అనంతపురము జిల్లా పి అండ్ఇ ఇంచార్జీ డెప్యూటీ కమిషనర్ డివివి ప్రసాద్



**మడకశిర,జూన్ 23,మనంన్యూస్:** మడకశిర పట్టణంలోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పోలీస్ స్టేషన్ ను మంగళవారం ఉమ్మడి అనంతపురము జిల్లా పిఅండ్ఇ ఇంచార్జీ డెప్యూటీ కమిషనర్ డివివి ప్రసాద్ ఆకాస్మికశీగా తనిఖీ చేపట్టారు.ఆయనతో పాటు పుట్టపర్తి ఇ ఎస్ టి ఎఫ్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ లు కలసి స్టేషన్ లోని పలు రికార్డులను తనిఖీ చేసారు.ఇప్పటివరకు స్టేషన్ లో నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.వివిధ కేసులకు సంబంధించి విచారణను త్వరగా పూర్తి చేయాలని సాధ్యమైనంత త్వరగా న్యాయ స్థానంనకు ఛార్జ్ షిట్ దఖలు చేయాల్సిందిగా వారు పలు సూచనలు, సలహాలు నిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ కర్నాటక మధ్యం అక్రమ రవాణా,అమ్మకాలను పూర్తి స్థాయిలో అరికట్టెందుకు కఠిన చర్యలు చేపట్టాల్సిందిగా వారు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సిఐ మురళి కిషోర్,ఎస్ఐలు శంకర్,వెంకటేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గుర్తు తెలియని శవం లభ్యం



**డి హీరేహాల్ జూన్ 23 మనంన్యూస్** : మండలం లోని హీర్దేహాల్ గ్రామ శివారులో ఒక గుర్తు తెలియని మగ శవం లభ్యం (30) అయినట్టు మండల సబ్ ఇన్స్పెక్టర్ గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.ఆయన తెలిపిన మేరకు వివరాలు ఇలా పూర్తిగా అగ్నికిఖాళీ ఉన్న మగ శవం లభ్యం అయింది. శవానికి బట్టలు తెలుపు, నీలం రంగుతో చెక్స్‌తో కూడిన ఫుల్ హ్యాండ్ షర్ట్,సిమెంట్ రంగు కలిగిన ప్యాంటు,శవం యొక్క ముఖము, బట్టలు కాలిపోయి ఉండి నవి.పై వ్యక్తి యొక్క ఆనవాళ్లు గుర్తుపట్టిన యెడల క్రింది నెంబర్లకు సమా చారం ఇవ్వగలరని ఆయనతెలిపారు.అలాగే మీకుతెలిసినవారుకానీ, మీ గ్రామములో కానీ చుట్టుపక్కల గ్రామాలలో కానీ ఈ మధ్యన కనపడకుండా పోయి ఉంటే వారిసమాచారం కూడా మాకు తెలుపగలరు.సమాచారం ఇచ్చిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.సంప్రదించావలసిన నెంబర్ లు స్థానిక ఎస్సై డి హీరేహాల్ పీఎస్9490109174, సీఐరాయదుర్గం రూరల్ 9440796825.

## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

సీఐ ఉమాభాయ్



**కనేకల్ జూన్ 23 మనంన్యూస్:** ప్రొహిబిషన్& ఎక్సైజ్ శాఖ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మండల ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ ఇన్స్పెక్టర్ ఉమాబాయి మంగళవారం తన సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో దాడులు నిర్వహించగా కనేకల్ ప్రొహిబిషన్ స్టేషన్ పరిధిలో గల అంబాపురం క్రాస్ వద్ద ఒక వ్యక్తి బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న నేపథ్యంలో ఆ వ్యక్తిని అరెస్టు చేసి అతనిపై పబ్లిక్ కాన్సెప్షన్ కేసు నమోదు చేసినట్టు ఆమె తెలిపారు. ఇందులో భాగంగానే కనేకల్, బొమ్మనహాల్ మండలంలో గల 06 ~4 షాప్ లను ఆకస్మికంగా దాడులు నిర్వహించి మద్యం దుకాణాల్లో బ్రాండ్ల వైన్లను పరీక్షించి, క్రయవిక్రయాల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి,మద్యం అధిక ధరలకు విక్రయించరాదు, అలాగే బెల్ట్ షాప్ నిర్వహకులకు మద్యం అమ్మరాదని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని వారిని హెచ్చరించినట్టు ఆమె తెలిపారు. ఇందులో భాగంగానే కనేకల్ పట్టణం నందు డ్రగ్స్ వద్దు జీవితం వద్దు అనే కార్యక్రమంపై అవగాహన సదస్సును నిర్వహించినట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ శాఖా ఎస్సై షేక్షావలి, రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గూగూడులో మద్యం షాపులు బంద్

**నార్పల జూన్ 23 మనంన్యూస్ :** గూగూడు కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాలసందర్భంగా మద్యంషాపులుబంద్‌కానున్నాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 24వ తేదీనుండి 26వ తేదీవరకుగూగూడు గ్రామంలో మద్యం విక్రయాలపై నిషేధం విధిస్తున్నట్టు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సి నాగ సునీతరాణిపత్రిక ప్రకటనవిడుదలచేశారు.బ్రహ్మోత్సవాలసందర్భంగా మద్యం విక్రయాలుచేస్తే కఠినచర్యలుతీసుకోవడం జరుగుతుందని ఆమె వెల్లడించారు.



# మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులు...?

ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఓ ఎక్సేంజ్ ఎస్ఐ ద్వారా సిఐకి ముడుపులు...

ధర్మవరం ఎక్సైజ్ కార్యాలయంలో ధర్మవరం పట్టణం, బత్తలపల్లి ముదిగుబ్బ తాడిమర్రి మండల పరిధిలో అధికారకంగా 20 మద్యం దుకాణాలతో పాటు మూడు బార్లు ఉన్నట్లు ఆ శాఖ అధికారులు లెక్కలు చెబుతున్నాయి. వీటి ద్వారా ప్రతినెల భారీ మొత్తంలో అక్రమంగా నగదు వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఎక్సైజ్ ఎస్సై ద్వారా సీఐ కార్యాలయానికి ప్రతి నెల మద్యమం దుకాణం నుంచి రూ 20 వేల నుంచి 25 వేల దాకా ముడుపులు అప్పచెప్పుతున్నట్లు విశ్వసినే సమాచారం. దీంతోపాటు వైన్ షాప్ పరిధిలో ఉన్న బెల్టు షాపుల ద్వారా ప్రతి షాపు నుంచి రూ. 2000 రూపాయలు ప్రతినెల కార్యాలయానికి అందుతున్నట్లు తెలుస్తుంది. ప్రతినెల రూ.లక్షల్లో ఎక్సైజ్ కార్యాలయానికి ఆయా వైన్ షాప్ యజమానులుఅందజేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. వీటిపై సమగ్రంగా ఎక్సైజ్ ఉన్నతాధికారులు విచారణ చేస్తే నిజా నిజాలు నెగ్గ తేలుతాయి అని ప్రజలు విశ్వసిస్తున్నారు.

చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న ఎక్సేంజ్ అధికారులు...స్థానిక ఎక్సైజ్ కార్యాలయానికి చెందిన ఓ అధికారి ద్వారా ఉన్నతాధికారులకు మామూళ్లు చేరుతున్నాయన్న ప్రచారం జరుగుతోంది. దీంతో అక్రమ మద్యం విక్రయదారులు నిర్భయంగా వ్యాపారం సాగిస్తున్నారని స్థానికులు అంటున్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్ణీత సమయాలకు మించి మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ, తనిఖీలు మాత్రం కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అక్రమ విక్రయాల కారణంగా యువత చెడు అలవాట్ల బారిన



పడుతున్నారని, కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోపణల్లో వాస్తవాలు ఉన్నాయా? అక్రమ విక్రయాలకు ఎవరి అండదండలు ఉన్నాయి? మామూళ్ల వ్యవహారంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్న ప్రాంతాలపై ప్రత్యేక దాడులు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

తూతూ మంత్రంగా తనిఖీలు...ఉన్నతాధికారులు తనిఖీలు చేయాలని ఆదేశించినప్పుడు స్థానిక సీఐ, ఎక్సైజ్ అధికారులు తూ తూ మంత్రంగా తనిఖీలు చేసి మమ అనిపించుకున్నట్లు సమాచారం. దీంతోపాటు చేతులు తడిపితే అంత సవ్యంగా ఉన్నట్లు అధికారులుచెబుతున్నారు. నిబంధనలు చెబుతున్నారు.క్షేత్రస్థాయిలో ఏమాత్రం పాటించడం లేదని విమర్శలువెల్లువెత్తుతున్నాయి. ఆ శాఖ అధికారులు నియమనిబంధనలుఎక్కడపాటించకుండా మామూలుఇస్తున్నామని వాటిని ఉల్లంఘిస్తున్నారు. ఈ వార్తపై ఆ శాఖ ఎక్సైజ్ చంద్రమణి వివరణ కోసం ఫోన్ చేస్తే కనీసం ఫోన్ కూడా చేయడం లేదు.

## వేరుశెనగకు రిజిస్ట్రేషన్ చేసీన రైతులకు అందని వేరుశనగ

- 20 రోజుల దాటిన రైతులుకు వేరుశెనగ అందక తీవ్ర ఇక్కట్లు - గ్రామ సచివాలయంకు రెండు గంటల పాటు తాళం వేసి నిరసన చేసిన రైతులు

**కుందుర్పి జూన్ 23, మనంన్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాల్లో వేరుశనగ పంపణీ చేసిన బెస్తరపల్లి,ఏనుములదొడ్డి గ్రామాలకు వేరు శెనగ పంపణికాక తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని రైతులు పేర్కొన్నారు. మంగళవారం బెస్తర పల్లి గ్రామంలో గ్రామ సచివాల యంలో రైతులు ప్రభుత్వంచే సబ్సిడీ వేరుశనగ పంపణీ కోసం డబ్బులు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసి ఇరవై రోజుల గడిచిన ,నేటికి వేరుశనగ పంపణీకి నోచుకోవడం లేదని నిరసిస్తూ, ఆ సచివాల యంను రైతులు ముట్టడించి అధికారులును బయటకు పంపి కార్యా లయంకు తాళంవేసి ఉదయం10నుంచి12దాకా రెండు గంటలు పాటు రైతులు నిరసన వ్యక్తం చేశారు.ఈసందర్భంగా సిపిఐ నాయ కులు, బికె, గోపాల్ మాట్లాడుతూ.. ఈనెల 2న బెస్తరపల్లి సచివాల య పరిధిలో 175 మంది రైతులు సబ్సిడీ వేరుశనగ కోసం రూ, 3,25,000 లు చెల్లించి సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేసుకున్నా మన్నారు.కానీ మండలంలో అన్ని గ్రామాలలో వేరుశనగ పంపిణీ చేసి, బెస్తరపల్లిలో పంపిణీ చేయకపోవడం ఏమిటి అని ఆయన సూటిగా పై అధికారులను ప్రశ్నించారు. వేరుశనగ కాయల కోసం గత 20 రోజులుగా సచివాలయం చుట్టు రైతులకాళ్ళు అరిగేలా ప్రదర్శన చేసిన అందిన దాకా లేవని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వేరుశనగ పంపిణీ చేయాలని రైతులకు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఆ గ్రామ విఆర్ఓ వినతిపత్రాన్ని రైతులు సమర్పించారు. సోమ



వారం కుందుర్పి తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన జిపిఆర్ యస్ లో తాము ఎఓ, తహశీల్దార్ అధికారులుకు బెస్తరఫల్లిలో వేరుశెనగ వెంటనే పంపణీ చేయాలని ఫిర్యాదు చేశారు. అయిన ఫలితం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని మండల ఎఓ,దృష్టికి తీసుకెళ్లారు.ఇదే విషయంను జిల్లా వున్నతాధికారులుకు తాన సమాచారం చేరవేసామని తెలిపారు. రైతులు ఇకచేసేది ఏమిలేక శాంతించి తెల్లముఖం చాటువేసుకొని వెను తిరి .కార్యక్రమంలో కె,జగదీష్, బాలక్రిష్ణ, శివకుమార్, గంగాదర్, గంగాధర, తిప్పేస్వామి,బిటి, దేవేంద్ర,బిటి,సన్నప్పయ్య, తదితర రైతులు పాల్గొన్నారు.

## సచివాలయం ఉద్యోగస్తులు విధి నిర్వహణ నిర్లక్ష్యం వ్యవహరించరాదు



**నంబులపూలకుంట జూన్ 23 మనంన్యూస్** : మండల పరిధి గోకనపల్లి సచివాలయం ఎంపీడీవో పోలప్ప డిప్యూటీ ఎంపీడీవో దేవదర్శన్ రెడ్డి తనిఖీ చేసి సచివాల ఉద్యోగస్తులతో మాట్లాడుతూ సమయపాలన పాటించి ప్రజలకి రైతులకి అందరికి అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కారం అయ్యేటట్లుగా చూడాలని అలాగే బయోమెట్రిక్ 100% ఉండే విధంగా పంచాయతీ కార్యదర్శి తెలియజేయడం జరిగింది.అలాగే ప్రభుత్వం యొక్క సేవలు వివిధ పథకాలు ప్రజలు తెలుసుకోవడానికి వచ్చేటప్పుడు సచివాల సిబ్బంది ఉండాలి . సచివాల సిబ్బంది విధి నిర్వహణ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు చర్యలు ఉంటాయని తెలపడం జరిగింది

## 30న కుందురపమ్మ జాతర నెల పరుష

**కుందుర్పి జూన్23, మనంన్యూస్ :** గ్రామ దేవత శ్రీ కుందుర్పమ్మ అను క్షణం అను దినం గ్రామ ప్రజలును చల్లగా రక్షిస్తుంది , ఆ దేవత లక్ష్యంగా వెలిసింది. ఈ క్రమంలో మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక గ్రామ దేవత కుందుర్పమ్మ జాతర నెల పరుష ఈనెల 30న మంగళవారం నిర్వహిస్తున్నట్టు గ్రామ పెద్దలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం గ్రామ పెద్దలు కుం దుర్పమ్మ జాతర నెల పరుష ఆహ్వానం పత్రికలును భక్తులుకు విడుదల చేసినారు. చట్టం ప్రకారం మేరకు జంతు బలి ఇవ్వడం నిషేధం. అదేవిధంగా ఈ జాతరకు ఎవ్వరు కూడా జంతువులును బలి ఇవ్వవద్దని గ్రామంలో దండోరా వేయి ంచి ప్రజలను అవగాహన కల్పించి జన జాగృతి చేశారు. ఈ జాతరను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నియమ నిష్టితో జరుపుకొని గ్రామదేవతపై వున్న భక్తి భావాన్ని చాటుకొవాల న్నారు. ఏదిఏమైనా కుందుర్పమ్మ నెలపరుష జాతరను తిలికించడానికి భక్తులు విరివిగా విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గ్రామపెద్దలు, గ్రామ వాసులు కోరారు.



# పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు వేగం పెంచాలి

**– భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం**
**– కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సమీక్ష**

**పుట్టపర్తి, జూన్ 23 మనం న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో నూతన పారిశ్రామిక పార్కుల ఏర్పాటు, వాటికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్,



జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. మౌర్య భరద్వాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశంలో జిల్లాలో పారిశ్రామిక పార్కుల ఏర్పాటు, భూసేకరణ పనుల పురోగతిని వారు సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామికాభివృద్ధికి పారిశ్రామిక పార్కుల ఏర్పాటు కీలకమని పేర్కొన్నారు. పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగేలా ఈ ప్రాజెక్టులు దోహదపడతాయని తెలిపారు. చిలమత్తూరు, హిందూపురం, లేపాక్షి, పుట్టపర్తి, మడకశిర మండలాల్లోని వివిధ గ్రామాల్లో ప్రతిపాదించిన పారిశ్రామిక పార్కులకు సంబంధించిన భూసేకరణ పనుల్లో మరింత వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ప్రభుత్వం, ఉన్నతాధికారుల ఆమోదం పొందిన భూసేకరణ కేసులను ఆలస్యం చేయకుండా వెంటనే పరిష్కరించాలని సూచించారు. భూసేకరణ ప్రక్రియలో సాంకేతిక లేదా ఇతర పెండింగ్ సమస్యలు ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరించి, భూములను ఏపీఐఐసీకి అప్పగించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రెవెన్యూ, ఏపీఐఐసీ అధికారులు పరస్పర సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఏపీఐఐసీ అధికారులు, ఆర్డీవోలు, సంబంధిత మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పనితీరుపై డిప్యూటీ కమిషనర్ సమీక్ష

**–అక్రమ మద్యం రవాణా పై ఉక్కు పాదం..**
**–కట్టుదిట్టమైన తనిఖీలకు ఆదేశాలు**

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 23:** అనంతపురం జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ ఎస్.కె.డి.వి. ప్రసాద్ మంగళవారం హిందూపూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని హిందూపూర్, లేపాక్షి, చిలమత్తూరు, పరిగి మండలాల కార్యకలాపాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్ర సరిహద్దుకు ఆనుకుని ఉన్న హిందూపూర్ ఎక్సైజ్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది పనితీరును పరిశీలించారు. తనిఖీల సమయంలో వివిధ నేర కేసుల పురోగతి,





వాహనాల పెండింగ్ కేసులు, నాన్-డ్యూటీ లిక్కర్ కేసులు తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. శాఖకు నిర్దేశించిన లక్ష్యాల సాధనకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అలాగే ఆదాయ లక్ష్యాలను పూర్తి చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. అనంతరం కర్ణాటక సరిహద్దులోని తుమకుంట, కోడికొండ చెక్‌పోస్టులను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. అక్రమ మద్యం, నిషేధిత వస్తువుల రవాణాను అరికట్టేందుకు వాహనాల తనిఖీలను మరింత కట్టుదిట్టంగా చేపట్టాలని అక్కడి సిబ్బందికి సూచించారు. ప్రజా శాంతి భద్రతల పరిరక్షణతో పాటు అక్రమ కార్యకలాపాల నియంత్రణకు ఎక్సైజ్ శాఖ అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని డిప్యూటీ కమిషనర్ ఎస్.కె.డి.వి. ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిటీఎఫ్ సీఐ హరికృష్ణ (పుట్టపర్తి), ఎస్సై పృథ్వి, హిందూపూర్ ఎక్సైజ్ సీఐ ఎన్. లక్ష్మీ దుర్గయ్యతో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీని ప్రైవేటీకరించొద్దు... కొత్త బస్సులు కొనాలి

**– హిందూపురం ఆర్టీసీ డిపో వద్ద కార్మికుల నిరసన.**
**– 49 వేల మంది ఉద్యోగుల భవిష్యత్తుతో చెలగాటం వద్దంటూ హెచ్చరిక**

**హిందూపురం (మనం న్యూస్) జూన్ 23 :** ఆర్టీసీ ప్రైవేటీకరణ నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, కాలం చెల్లిన పాత బస్సుల స్థానంలో కొత్త బస్సులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ హిందూపురం ఆర్టీసీ డిపో గేట్ ఎదుట ఆర్టీసీ కార్మికులు మంగళవారం నిరసన చేపట్టారు. జేఏసీ ఎంప్లాయిస్ యూనియన్, ఎన్ఎంయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఆందోళనలో కార్మికులు పెద్దఎత్తున పాల్గొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ, ఉద్యోగులకు రావాల్సిన 24 నెలల పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. డ్రైవర్లు, కండక్టర్లు, ఇతర సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి సురక్షితమైన, నాణ్యమైన రవాణా సేవలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. పాత బస్సుల కారణంగా తరచూ బ్రేక్‌డౌన్‌లు జరుగుతున్నప్పటికీ గ్యారేజీ సిబ్బందిపై చార్జిషీట్లు జారీ చేయడం, శిక్షలు విధించడం అన్యాయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రవేశపెట్టనున్న ఎలక్ట్రిక్ బస్సులను ప్రైవేటు సంస్థలకు అప్పగించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని, వాటిని కూడా ఆర్టీసీ ఉద్యోగుల ద్వారానే నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. ఆర్టీసీ ప్రైవేటీకరణ వల్ల



రాష్ట్రవ్యాప్తంగా సుమారు 49 వేల మంది ఉద్యోగుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందని కార్మిక సంఘాల నాయకులు హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి మద్దతుగా హాజరైన ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, ప్రజా రవాణా వ్యవస్థకు వెన్నెముకైన ఆర్టీసీని ప్రైవేటీకరించే ప్రయత్నాలు ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమని అన్నారు. ప్రైవేటీకరణ వల్ల ఉద్యోగుల భద్రతతో పాటు సామాన్య ప్రజలకు అందుతున్న రవాణా సేవలపై కూడా తీవ్ర ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా కాలం చెల్లిన సుమారు నాలుగు వేల బస్సులను వెంటనే తొలగించి, వాటి స్థానంలో నూతన బస్సులను ప్రవేశపెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ నాయకులు నారాయణస్వామి, రాజారెడ్డి, డిపో కార్యదర్శులు మల్లికార్జున, వెంకటేశులు, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, ఆర్టీసీ కార్మికులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# నార్పల లో కూటమి విజయోత్సవ సభ

**నార్పల జూన్ 23 మనం న్యూస్ :** నార్పల మండలం దిగుమర్రి గ్రామ సమీపంలోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన కూటమి ప్రభుత్వం రెండేళ్ల నమ్మకం – సంక్షేమం, అభివృద్ధి విజయోత్సవ సభకు ఆరు మండలాల నుంచి భారీగా కార్యకర్తలు హాజరయ్యారు. ఈ విజయోత్సవ సభకు ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, శ్రీధర్ చౌదరి, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుబ్బారెడ్డి, ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ఆలం వెంకట నరసానాయుడుతో సహా పలువురు నాయకులు సభలో పాల్గొన్నారు.

# వివేకానంద జూనియర్ కాలేజీలో అంతర్జాతీయ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం




**కళ్యాణదుర్గం టౌన్ జూన్ 23 మనం న్యూస్:** ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ పాల్గొని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ డ్రగ్స్... వద్దు భవిష్యత్తు ముద్దు అనే నినాధాన్ని ప్రతి విద్యార్థి జీవితంలో ఆచంణలో పెట్టాలని సూచించారు. తాత్కాలిక ఆనశీదం కోసం డ్రగ్స్ కి అలవాటు పడితే జీవితాంతం నష్టపోవల్సి వస్తుందని పేర్కొన్నారు. నేటి యువత సమాజం మత్తు పదార్థాలకు బానిసవుతున్నారు... తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారు... అలా కాకుండా భావి పౌరులైన మీరు... డ్రగ్స్ దూరంగా ఉండాలని. మీ చుట్టుపక్కల వాళ్లకు కూడా వాటి బారిన పడకుండా ఉండాలని.. అవగాహన కల్పించారు. ఎన్ డి పి ఎస్ చట్టం కింద మాధక ద్రవ్యాల వినియోగం, రవాణా, విక్రయాలకి సంబంధించినా శిక్షలు, భారీ జరిమానాలు విధిస్తారని తెలిపినారు. అలాగే పరిసర ప్రాంతాలలో మాధక ద్రవ్యాల విక్రయాలు వినియోగానికి సంబంధించినా సమాచారం తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి సమాచారం అంధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివేకానంధ జూనియర్ కాలేజీ ప్రిన్సిపల్ బాబా షామీర్, ఏవో నరేంద్ర గౌడ్, వీ. సుధాకర్, ప్రొహిబిషన్&ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కళ్యాణదుర్గం, వారు వారి సిబ్బంది పీరునాయక్, ఇమ్రాన్ బాష హెడ్ కానిస్టేబుల్, ప్రతాప్, నరసరాజు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# మామిడిలో సస్యరక్షణ చర్యలు కత్తిరింపులు పై రైతులకు శిక్షణ

**కళ్యాణదుర్గం జూన్ 23 మనం న్యూస్ :** మండలంలో కొత్తూరు గ్రామం లో “మామిడిలో సస్యరక్షణ చర్యలు కత్తిరింపులు , పాత తోటల పునరుద్ధీకరణ” గురించి శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి కృష్ణ తేజ మాట్లాడుతూ ముఖ్యంగా మామిడి తోటలలో ప్రూనింగ్, టాప్ వర్కింగ్ మరియు రీజువెనేషన్ కార్యక్రమాలను చేపట్టడం ద్వారా పాతబడి, దిగుబడి తగ్గిన తోటలను పునరుద్ధరించి అధిక దిగుబడులు మరియు నాణ్యమైన ఉత్పత్తిని సాధించవచ్చని తెలిపారు. అలాగే తోటలలో సస్యరక్షణ చర్యలను సకాలంలో అమలు చేయడం ద్వారా పురుగులు, తెగుళ్ల వ్యాప్తిని సమర్థవంతంగా నియంత్రించవచ్చన్నారు. ఎల్‌నినో ప్రభావాన్ని తగ్గించేందుకు మల్చింగ్, వర్షపు నీటి సంరక్షణ, సూక్ష్మ నీటిపారుదల పద్ధతుల వినియోగం, సేంద్రియ పదార్థాల ప్రయోగం, నేల తేమ సంరక్షణ చర్యలను రైతులు తప్పనిసరిగా చేపట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎండ్స్ కార్యక్రమం ద్వారా ఉద్యాన పంటలలో నీరును ఆవిరి అవ్వనీకుండా మరియు పురుగులు, వ్యాధుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ముందస్తు హెచ్చరికలు మరియు సాంకేతిక సూచనలు అందజేయబడుతున్నాయి. అదేవిధంగా ఏపీసీన్ఫ్ (ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ మేనేజ్డ్ నతురల్ ఫార్మింగ్ ) కార్యక్రమం ద్వారా సహజ వ్యవసాయ విధానాలను ప్రోత్సహించి నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు పంటల వాతావరణ నిరోధక సామర్థ్యాన్ని పెంపొందించే చర్యలు చేపడుతున్నారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో 2026- 27 సంబంధించి వెదురు, కొబ్బరి సాగు, పాక్ హౌస్ (ఒషే/ర్),ఫారంపాండ్ (ఎస్సీ / ఎస్టి ), సంబంధించి 40 నుంచి 50% ప్రోత్సకాలాందిస్తున్నారని కావున ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన అధికారి గారు కోరారు. ఈ కార్యక్రమంలో కె.వి.కె హార్టికల్చర్ సైంటిస్ట్ యుగంధర్,ఆర్ఎస్కే సిబ్బంది గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బందిరైతులు పాల్గొన్నారు.





## శ్రీ దండు మరిగమ్మ దేవాలయ అభివృద్ధి కోసం రూ.లక్ష విరాళం

**హిందూపురం రూరల్ (మనం న్యూస్) జూన్ 23:** హిందూపురం రూరల్ పరిధిలోని బేవిన హళ్లి (యామనపల్లిఊ ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ దండు మరిగమ్మ దేవాలయ అభివృద్ధి కోసం 1లక్ష రూపాయల చెక్కును విరాళంగా అందించి తమ భక్తిని చాటుకున్న వైసీపీ నేత వైపి సుభాష్ గాంధీ ఆయన సతీమణి వైయస్ వరలక్ష్మి. ఈ సందర్భంగా గత కొన్ని నెలల క్రితం గ్రామానికి చెందిన బి విజయ్ కుమార్. ఆలయ కమిటీ సభ్యులు ఎం ఎల్ శ్రీరాములు. బి లక్ష్మయ్య.ఆదిమూర్తి. ఆదెప్ప. వి నరసింహప్ప. మద్దిలేటి తదితరులు వైసిపి నేత వైపి సుభాష్ గాంధీని కలిసి ఆలయ అభివృద్ధి కోసం సహకరించాలని కోరారు. ఇందుకు స్పందించిన ఆయన తప్పకుండా సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఆయన ఇచ్చిన హామీ మేరకు మంగళవారం వైపి సుభాష్ గాంధీ ఆయన సతీమణి వైయస్ వరలక్ష్మి హిందూపురం అసెంబ్లీ వైసీపీ మహిళా అధ్యక్షురాలు కవిత తదితరులు గ్రామానికి వెళ్లి శ్రీ దండు మరి గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధి కోసం విరాళంగా1 లక్ష రూపాయలు చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఇందుకు ఆలయ కమిటీ సభ్యులు వైపి సుభాష్ గాంధీ.వైయస్ వరలక్ష్మి లకు ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. గత కొన్ని ఏళ్లుగా తన తండ్రి స్వర్గీయ పాండురంగప్ప సేవాస్ఫూర్తితో సమాజ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామని అందులో ప్రధానంగా ఆలయాల అభివృద్ధి కోసం సహాయ సహకారాలు అందిస్తున్నామని వైపి సుభాష్ గాంధీ తెలిపారు.

## ఘనంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 'బలిదాన్ దివస్'



**శింగనమల, జూన్ 23 మనం న్యూస్ :** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్‌ను శింగనమల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. దేశ సమగ్రత కోసం, జాతీయ ఐక్యత కోసం ప్రాణత్యాగం చేసిన మహానేత డాక్టర్ ముఖర్జీకి ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. మండల కేంద్రంలోని ఏఎన్ఆర్ స్కూల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. దేశ సమగ్రతకు ముఖర్జీ చేసిన సేవలు అనన్యం ఈ సందర్భంగా పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ, ఏక్ దేశ్ -- ఏక్ విధాన్, ఏక్ ప్రధాన్ అనే నినాదంతో దేశ సమగ్రత కోసం పోరాడిన మహనీయుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ అని కొనియాడారు. ఆయన జీవిత విశేషాలను, దేశానికి చేసిన సేవలను ఈ సందర్భం గా గుర్తుచేసుకున్నారు. అసాధారణ ప్రతిభ: 1901 జూలై 6న కలకత్తాలో జన్మించిన ముఖర్జీ, చిన్న వయస్సులోనే అసాధారణ ప్రతిభ కనబరిచి, కేవలం 33 ఏళ్లకే కలకత్తా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన ఓబిరెడ్డి ఆంజనేయ రెడ్డి ప్రసాదు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో కార్యక్రమంపై సమీక్ష సమావేశం

**అమడగూరు జూన్ 23 మనం న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఈ సమావేశంలో వైద్య అధికారులు మాట్లాడుతూ, 0 నుండి 5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయడం ద్వారా పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు.బూత్‌ల ఏర్పాటు, వలస కుటుంబాల పిల్లల గుర్తింపు, పోలియో చుక్కల కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి అంశాలపై చర్చించారు.పోలియో వ్యాధి నివారణకు తల్లిదండ్రులు తప్పనిసరిగా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్.అపర్ణ, డాక్టర.చందన్ కుమార్ , సూపర్వైజర్ ఇర్ఫాన్ భాషా, సి హెచ్ ఓ / ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## విజయనగర శిల్పకళకు, చరిత్రకు నిలువెత్తు సాక్ష్యంగా గోరంట్ల మాధవరాయ ఆలయం

**- గోరంట్ల వర్తకుల వైభవాన్ని.. మాధవరాయ ఆలయ ప్రాశస్త్యాన్ని చాటుతున్న శాసన సంపద**
**- కాలగర్భంలో దాగిన చరిత్ర.. మైనాస్వామి గుర్తించిన పురాతన శాసనాలు**



**గోరంట్ల, జూన్ 23 మనం న్యూస్:** శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్లలోని చారిత్రక మాధవరాయస్వామి ఆలయం మరోసారి చరిత్ర పరిశోధకుల దృష్టిని ఆకర్షించింది. ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీదేవి సన్నిధి గోడలపై మూడు పురాతన శాసనాలను గుర్తించినట్లు చరిత్రకారుడు మైనాస్వామి వెల్లడించారు. విజయనగర సామ్రాజ్య కాలానికి చెందిన ఈ శాసనాలు గోరంట్ల ప్రాంత చరిత్ర, ఆధ్యాత్మిక వైభవం, సామాజిక-ఆర్థిక పరిస్థితులను ప్రతిబింబిస్తున్నాయని ఆయన తెలిపారు. సంస్కృతం, తెలుగు, కన్నడ భాషల్లో చెక్కిన ఈ శాసనాలలో రెండు కాలక్రమేణా రూపుచెదిరిపోయి చదవడానికి వీలులేకుండా మారగా, ఒక తెలుగు శాసనం మాత్రం స్పష్టమైన చారిత్రక సమాచారాన్ని అందిస్తోంది. అక్షరాల శైలి ఆధారంగా దీనిని శకవర్షం 1463 (క్రీ.శ. 1541) కాలానికి చెందినదిగా నిర్ధారించారు. శ్రీకృష్ణదేవరాయల తమ్ముడు అచ్యుతదేవరాయలు పాలించిన కాలంలో గోరంట్లకు చెందిన ప్రముఖ వర్తకుడు పోతమశెట్టి కుమారుడు తిప్పిశెట్టి తదితరులు అమ్మవారి సేవలో పాల్గొని దానధర్మాలు నిర్వహించినట్లు శాసనం వెల్లడిస్తోంది.గోరంట్ల మాధవరాయస్వామి ఆలయం విజయనగర శిల్పకళా వైభవానికి ప్రతీకగా నిలుస్తోంది. ఆలయంలోని రాతి స్తంభాలు, శిల్పాలు, మండపాలు నాటి కళాకారుల ప్రతిభకు అద్దం పడుతున్నాయి. రాయలసీమ ప్రాంతంలో విజయనగర సామ్రాజ్య ప్రభావాన్ని తెలియజేసే ముఖ్య క్షేత్రాలలో ఈ ఆలయం ఒకటిగా చరిత్రకారులు పేర్కొంటున్నారు.

ఈ ఆలయం కేవలం ఆధ్యాత్మిక కేంద్రం మాత్రమే కాకుండా, నాటి సామాజిక, ఆర్థిక, వాణిజ్య వ్యవస్థలకు కూడా కేంద్రబిందువుగా ఉన్నట్లు శాసన ఆధారాలు సూచిస్తున్నాయి. వర్తక వర్గాల సేవలు, వారి ఆర్థిక స్థితి, ఆలయ అభివృద్ధిలో వారి పాత్ర వంటి అంశాలు ఈ శాసనం ద్వారా వెలుగులోకి వచ్చాయి.'శెట్టి' అనే వర్తక బిరుదు నాటి వ్యాపార వర్గాల సామాజిక హోదాను సూచిస్తుండగా, గోరంట్ల ప్రాంతం విజయనగర కాలంలో ప్రముఖ వాణిజ్య కేంద్రంగా ఉన్నట్లు కూడా ఈ శాసనం పరోక్షంగా తెలియజేస్తోంది.చారిత్రకంగా అత్యంత విలువైన ఈ శాసనాలను భారత పురావస్తు సర్వేక్షణ శాఖ (ఏఎస్ఐ) అధికారులు తక్షణమే పరిశీలించి అధికారికంగా నమోదు చేయాలని, శాశ్వత పరిరక్షణ చర్యలు చేపట్టాలని చరిత్రకారుడు మైనాస్వామి కోరారు. ఈ శాసనాలు భవిష్యత్ తరాలకు చారిత్రక వారసత్వంగా నిలిచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మైనా స్వామి విజ్ఞప్తి చేశారు.

## మత్తుకు దూరం.. భవిష్యత్తుకు చేరువ

**: తొండపాడులో ఎక్సైజ్ శాఖ అవగాహన కార్యక్రమం.**




**గుత్తి , జూన్ 23 ( మనం న్యూస్ ):** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా గుత్తి ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో తొండపాడు గ్రామంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత డ్రగ్స్‌కు బానిస కాకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అనంతపురం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక దుష్పరిణామాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా యువత తమ భవిష్యత్తును సురక్షితంగా మలుచుకోవాలని పిలుపునిచ్చారు.ఇదే సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న గుత్తి బస్ స్టాండ్‌కు చెందిన సెకూరి మనోహర్ నాయుడును అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే గుత్తి మండలం బసినేపల్లి తాండాకు చెందిన ముడావత్ వెంకట నాయక్‌ను నాటుసారా కేసులో గుత్తి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా, బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 129 ప్రకారం రూ.1 లక్ష పూచీకత్తుపై బైండ్ ఓవర్ చేసినట్లు వెల్లడించారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా, అక్రమ మద్యం విక్రయాలు, కల్తీ మద్యం తయారీ, రవాణా లేదా ఇతర ఎక్సైజ్ నిబంధనల ఉల్లంఘనలు చేసినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.అక్రమ మద్యం విక్రయాలు, నిల్వలు లేదా ఇతర ఎక్సైజ్ నేరాలకు సంబంధించిన సమాచారం ఉంటే ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని గుత్తి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

## పాలకవర్గం అక్రమాలపై చర్యలు తీసుకుని బ్యాంకును స్వాధీనం చేసుకోవాలి

**- అధ్యక్షుడి కుమారుడికి నిబంధనలకు విరుద్ధంగా బ్యాంకు పదవి**
**- ఖాతాదారుడు సయ్యద్ షేక్షావలి డిమాండ్**




**గుత్తి జూన్ 23 ( మనం న్యూస్ ):** గుత్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ పాలకవర్గం చేస్తున్న అక్రమాలపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకుని బ్యాంకును స్వాధీనం చేసుకోవాలని ఖాతాదారుడు సయ్యద్ షేక్షావలి డిమాండ్ చేశారు. మంగళవారం గుత్తి ఆర్అండ్‌బీ అతిథి గృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్బీఐ నిబంధనలను ఉల్లంఘిస్తున్న పాలకవర్గం బ్యాంకు పాలకవర్గంలో పదేళ్లకు మించి కొనసాగుతున్న వ్యక్తులు పదవుల్లో ఉండకూడదని ఆర్బీఐ బ్యాంకింగ్ రెగ్యులేషన్ చట్టం 10-ఏ(2) ప్రకారం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, వాటిని పట్టించుకోకుండా పాలకవర్గం కొనసాగుతోందని ఆరోపించారు. 2025 ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చిన నిబంధనలను అమలు చేయాల్సిన డీసీఓ, డీఎల్‌సీఓ అధికారులు పాలకవర్గంపై చర్యలు తీసుకోకుండా మద్దతు ఇస్తున్నారని విమర్శించారు. బ్యాంకు అధ్యక్షుడు ఎస్. అబ్దుల్ జిలాన్ తన కుమారుడు ఎస్. ఖాజా మైనుద్దీన్‌ను నిబంధనలకు విరుద్ధంగా ప్రొఫెషనల్ డైరెక్టర్‌గా నియమించారని పేర్కొన్నారు. ఈ అంశంపై ఆర్బీఐ, డీసీఓ, డీఎల్‌సీఓలకు పలుమార్లు ఫిర్యాదు చేయడంతో అతడిని ఆ పదవి నుంచి తొలగించారని తెలిపారు. ప్రొఫెషనల్ డైరెక్టర్‌గా ఉన్న సమయంలో తీసుకున్న రూ.78 వేల వేతనాన్ని తిరిగి రికవరీ చేసినప్పటికీ, ఆ మొత్తంపై వడ్డీ వసూలు



చేయలేదన్నారు. ఆర్బీఐ మార్గదర్శకాల ప్రకారం ప్రస్తుత పాలకవర్గం కొనసాగకూడదని తెలిసినా, పాలకవర్గ సభ్యులు సొంతంగా తీర్మానాలు చేసుకుని అధ్యక్షుడి కుమారుడిని మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బ్యాంకు ప్రయోజనాలకు విరుద్ధంగా జరుగుతున్న ఈ చర్యలను ఖాతాదారులు, ప్రజలు గమనించాలని కోరారు.గుత్తి టౌన్ బ్యాంకు శాఖల్లో ఉద్యోగుల నియామకాలు కూడా కో-ఆపరేటివ్ సొసైటీస్ చట్టానికి విరుద్ధంగా జరిగాయని సయ్యద్ షేక్షావలి ఆరోపించారు. ఎలాంటి రాత పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహించకుండా, ఉద్యోగ ఖాళీల ప్రకటనలు కూడా ఇవ్వకుండా తమకు అనుకూలమైన వ్యక్తులను నియమించారని తెలిపారు. ఆర్బీఐ, సీసీఆర్‌సీఎస్, డీసీఓ, డీఎల్‌సీఓ అధికారులు వెంటనే జోక్యం చేసుకుని పాలకవర్గాన్ని రద్దు చేయడంతో పాటు వారు చేసిన తీర్మానాలను రద్దు చేయాలని కోరారు. ప్రజల సొమ్మును రక్షించేందుకు అధ్యక్షుడు, ఆయన కుమారుడు సహా పాలకవర్గ సభ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.